పత్రికాప్రకటన కాకినాడ, మార్చి 27, 2018.

## జగ్గంపేట, గోకవరంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు

జిల్లాలోని జగ్గంపేట, గోకవరంలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున తెలిపారు. మంగళవారంనాడు జిల్లా కలక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రాధామిక రంగాలలో వివిధ శాఖల అభివృద్ధిని సమీక్షిస్తూ, ఇప్పటికే రంగంపేట మండలంలోని మినుములు, పెసలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, ఈ కొనుగోలు కేంద్రాలు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పని చేస్తున్నాయని తెలిపారు. జిల్లాలోని ఆయా ప్రాంతాలలో స్థానికంగా పండించే పంటల ఉత్పత్తులకనుగుణంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, ఈ మేరకు సంబంధిత అధికారులు వివరాలు తెలియచేయాలని జేసి ఆదేశించారు.

## త్వరలో చంద్రన్న పెళ్ళి కానుక పథకం అమలుకు సన్నాహాలు :-

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న చంద్రన్న పెళ్ళి కానుక పథకంను అమలు చేయడం కోసం 153 మంది కళ్యాణ మిత్రలను గుర్తించడం జరిగిందని, వీరిలో 1521 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని జేసి తెలిపారు. మంగళవారం నాడు కలక్టరేట్‌లో డిఆర్‌డిఏ ద్వారా అమలు చేస్తున్న పథకాలను జేసి సమీక్షకించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ చంద్రన్న పెళ్ళి కానుక పథకం పై ప్రభుత్వం త్వరలో విధి విధానాలు ప్రకటించనున్నట్లు , జిల్లాలో ఈ పథకం పై అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో చంద్రన్న బీమా అమలుపై విస్తృత ప్రచారాన్ని చేపట్టాలని ఈ ఫథకం పై స్వయం శక్తి సంఘాలకు అవగాహన కల్పించాలని జేసి సూచించారు. డిఆర్‌డిఏ లో ఉన్న లబ్దిదారులకు అవసరమైన పథకాలు వీడియో ఫిల్మ్‌ల ద్వారా అవగాహన కల్పించాలని చెప్పారు.

వ్యవసాయ శాఖ సమీక్షలో భాగంగా కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలందించడానికి చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్‌ను ఆదేశించారు. వేసవిలో మినుములు, పెసలు, వంటి అపరాలు వేసుకోడానికి అలాగే భూసారం పెరగడానికి పచ్చిరొట్ట ఎరువులైన జీలుగు, జనుము, పిల్లి పెసర వంటి విత్తనాలు సబ్సిడీ పై సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ పంటలకు యాంత్రీకరణ పరికరాలు పంపిణీకి అలాగే రైతులకు భూసార పరీక్షలు నిర్వహించి భూసార హెల్త్ కార్డులు సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు రథం పథకం ద్వారా జిల్లాలో 1242 ట్రాక్టర్‌లను మంజూరు చేయగా, వాటిలో 1108 యూనిట్లు గ్రౌండ్ చేయడం జరిగిందని మిగిలిన 37 యూనిట్లను గ్రౌండ్ చేసి పంపిణీ చేయాలని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్‌ను ఆదేశించారు. జిల్లాలోని 1,97,528 మంది కౌలు రైతులకు 485.28 కోట్లు రుణాలను అందజేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. పట్టు పరిశ్రమ, ఉద్యానవనశాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను రైతులకు లబ్ది చేకూర్చే పథకాలన్నిటిని అమలు చేసి నిర్ణయించిన లక్ష్యాలను పూర్తిగా సాధించాలన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్ లో నాటిన మొక్కలు సంరక్షించడానికి చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు ఎన్‌జిఓలు, రైతుల సహకారం తీసుకోవాలని ఆదేశించారు. వేసవిలో ఎక్కువ సార్లు నీటిని వేయాడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెటింగ్ శాఖ సమీక్షలో భాగంగా రైతుబంధు పథకం ద్వారా రైతు పండించిన పంటలను గొడౌన్లలో 6 నెలల వరకు భద్రపరచటానికి చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ ఎడిని ఆదేశించారు. అలాగే ఇప్పటి వరకు జిల్లాలో 2017-18 సంవత్సరంలో 6827 లక్షల మార్కెటింగ్ ఫీజ్ వసూలకు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 6954 లక్షల మార్కెటింగ్ ఫీజ్ వసూలు చేయడం జరిగిందని మార్కెటింగ్ ఎడిజాయింట్ కలెక్టర్‌కు వివరించారు.

## ప్రజాసాధికారక సర్వే మార్చి 30వ తేదీ లోగా పూర్తి చేయాలి.

జిల్లాలో చేపట్టిన ప్రజాసాధికారక రెండవ దశ సర్వే ఈ నెలాఖారులోగా పూర్తి చేయని తహశీల్దారు రెవెన్యూ సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు . కొన్ని మండలాలలో మాత్రమే ప్రజాసాధికార సర్వే సక్రమంగా నిర్వహించారని ఇంకను ఇకెవైసి బయోమెట్రిక్ తీసుకొను వారి నుండి వెంటనే తీసుకోవాలని అలాగే ప్రజాసాధికార సర్వే నమోదు కాని వారి వివరాలు నెలాఖారులోగా నమోదు చేయాలని తహశీల్దారులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతంలో నమోదు చేయవలసిన వారి కొరకు వారపు సంతలలో కంప్యూటర్లు ఏర్పాటు చేసి నమోదు చేయాలని అలాగే మండలాలలో ఎక్కువ కంప్యూటర్లు, లాప్‌టాప్‌ల ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. అవసరమైనచోట్ల అధిక సిబ్బందిని ఏర్పాటు చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెలాఖారులోగా సర్వే, ఇకెవైసి పూర్తి చేయని తహశీల్దారులను సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవెన్యూ అధికారి యస్.వి.యస్.సుబ్బలక్ష్మి, వ్యవసాయశాఖ జె.డి ప్రసాద్, డిఆర్‌డిఏ పిడి యస్.మల్లిబాబు, సెరికల్చర్ డి.డి రామరాజు, మత్స్యశాఖ జె.డి పి.జయరావు, మార్కెటింగ్‌శాఖ ఎ.డి. కిశోర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )